విశాలాంధ్ర
విజయనగరం
గురువారం 10, జూలై 2025

రోడ్లపై చెత్త వేస్తే రూ.25వేలు జరిమానా

విశాలాంధ్ర - వేపాడ: గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై చెత్త వేస్తే రూ.25వేలు జరిమానా విధించడం జరుగుతుందని ఆ జరిమానాను కోర్టుకు వెళ్లి కట్టవలసి వస్తుందని ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ అన్నారు. మండలంలోని సింగరాయి గ్రామాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అలాగే సచివాల సిబ్బంది అంగనవాడి ఆశా వర్కర్లలకు ఇంటింటి సర్వే, శానిటేషన్‌పై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఎవరూ చెత్త వేయ రాదన్నారు. అలాగే మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సమ్మె

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: కేంద్రంలో మోడీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత దేశాన్ని కేవలం ఇద్దరు గుజరాతీయులు అదానీ, అంబానీల శ్రేయస్సు కోసం మాత్రమే పరిపాలన ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య విమర్శించారు. శనివారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్‌ల ఆధ్వర్యంలో పట్టణంలో గంట స్థంభం నుంచి స్టేట్ బ్యాంక్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా వ్యతిరేక

విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్టు తెలిపారు. బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత 44 కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా చట్టాల్లో మార్పులు చేసి వేతన జీవులను కార్పొరేట్, పారిశ్రామికవేత్తలకు బానిసలుగా చేయడానికి దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లోడింగు అన్లోడింగ్, కాల్ గ్యాస్ డెలివరి బాయ్స్, ఆటో, హమాలి, వీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాల కారణంగా దేశంలో అసమానతలు, పేదరికం పెరిగిపోతున్నాయని, పేదల విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారన్నారు. కార్మిక వర్గ హక్కులపై నిరంకుశ దాడులకు పాల్పడుతున్న పాలకవర్గాల తీరును ప్రతిఘటించడం కోసం కార్మిక, ఉద్యోగ వర్గాలు ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతాంగ హక్కులపై ప్రయోగించడానికి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చారని రైతు సంఘాల సుదీర్ఘ సమరశీల పోరాటాల ఫలితంగా కేంద్రం దిగివచ్చి వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది అన్నారు. పంటల గిట్టుబాటు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని రైతాంగం డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికుల చేస్తున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కె.స్రవంతి, ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగభూషణం, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, బ్యాంక్ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ, ఎబిబిఇఎ జిల్లా అధ్యక్షుడు బి.వి ప్రసాద్, రాజశేఖర్, రవికుమార్, శ్రావణ్, ఏఐటీయూసీ నాయకులు అల్తి మారయ్య, మజ్జి ఆదిబాబు, ఏ.రాములు, విజయనగరం పట్టణంలో పి.డబ్ల్యూ మార్కెట్ కార్మికులు, కాల్ గ్యాస్ కార్మికులు, దాల్ మిల్స్ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, టింబర్ మార్కెట్ కార్మికులు, డిసిఏంఎస్ కార్మికులు, మహేశ్వరి ఫ్లోర్ మిల్, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, సిమెంట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొబ్బిలి: కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపులో భాగంగా బొబ్బిలి పట్టణంలో పట్టణ కళాసీ సంఘం, రైతు కూలి సంఘంలు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పట్టణ కళాసి సంఘం ఆఫీస్ వద్ద నుండి చర్చి సెంటర్, మేదర బంధ, మెయిన్ బజార్, తాండ్రపాపారాయుడు సెంటర్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు.

అనంతరం రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, పట్టణ కళాసీ సంఘం కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నాయకత్వంలో మూడవసారి అధికారం చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ అభివృద్ధి కంటే కార్పొరేట్ల అభివృద్ధిపైనే మొగ్గు చూపుతోందన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు బోగాధి అప్పలస్వామి, ఉపాధ్యక్షులు పిరిడి అప్పారావు, కోశాధికారి పైలా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్: మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయం నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి, రైతు సంఘం

నాయకుడు కండిపల్లి భీముడు ఆధ్వర్యంలో జరిగింది. భీముడు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మికులకు రైతులకు చేస్తున్నటువంటి అన్యాయాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్మిక కోడ్లను రద్దుచేసి కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం కార్మికులకు వెన్నుపోటు పొడవడం తగదన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రతి కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ, కలాసి సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గజపతినగరం: గజపతినగరంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు పురం అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నీళ్ల ట్యాంకు వద్ద ఆందోళన చేపట్టారు. ఆయన

మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గేదెల రాము నాయుడు, కిరణ్, కళా శీలు శ్రీను, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలంలో కార్మికులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి రామ్ మందిరం సెంటర్

వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏపీ రాష్ట్ర రైతు సంఘ ఉపాధ్యక్షులు మరపు సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఎస్.గోపాలం, మండల కార్యదర్శి జి.లక్ష్మి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆశ వర్కర్ల మండల యూనియన్ అధ్యక్షురాలు జి.పార్వతి, గ్రీన్ అంబాసిడర్ నాయకుడు రామారావు పాల్గొన్నారు.

రామభద్రపురం: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నాయకులు బలస శ్రీను అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు వివిధ సంఘాల కార్మికులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం చాలా దారుణమని అన్నారు. కార్పొరేట్ శక్తుల దగ్గర మోడీ తలవంచి

ప్రభుత్వ రంగ సంస్థలను వారికి కట్టబెట్టడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ, సత్యవతి, కుమారి, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, గ్రీన్ అంబాసిడర్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

మెంటాడ: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన మెంటాడ పురవీధుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు సిఐటియు, ఐద్వా సంఘం ఆధ్వర్యంలో

ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, కనీస వేతన చట్టం ప్రకారం 26వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తామరపల్లి సోములు, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి హరికృష్ణవేణి, సిఐటియు మండల అధ్యక్షురాలు పొట్నూరు వరలక్ష్మి, గొర్లె సన్యాసమ్మ, సిహెచ్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: మండల కేంద్రంలో వామపక్షాలు, ప్రజా సంఘాలు పిలుపుమేరకు బుధవారం దేశవ్యాప్త సమ్మె ప్రశాంతంగా జరిగింది. ముందుగా మండల కేంద్రంలోని విశాఖ-అరకు ప్రధాన రహదారి మధ్యలో గల హాస్టల్ జంక్షన్ వద్ద నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్నం భోజన నిర్వాహకులు, వి.ఆర్.ఏలు, పారిశుద్ధ్య, క్లాప్ కార్మికులు పాల్గొని 30 నిమిషాల పాటు మానవహారం నిర్వహించి రహదారిని దిగ్బంధం చేశారు.

ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు తరని వెంకటరమణ, ఆశా వర్కర్ల జిల్లా నాయకురాలు, మండల అధ్యక్షురాలు గొల్ల దేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు సమ్మె పాటిస్తున్నామని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలని అన్నారు. సమ్మెలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు.

బాడంగి: కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బాడంగి మండల కేంద్రంలో స్కీం వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని

సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బుధవారం ర్యాలీ చేశారు. అదేవిధంగా స్థానిక తాసిల్దార్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాడంగి మండల కార్యదర్శి ఏ.సురేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు రవణమ్మ, ఆశ వర్కర్స్ నాయకులు శశికళ, గ్రీన్ అంబాసిడర్స్ నాయకులు సింహాచలం మిడ్ డే మీల్స్ వీఆర్ఏ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

బీఎల్వో విధులపై శిక్షణ

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ పరిధిలో గల బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం బీఎల్ఓ విధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గజపతినగరం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ప్రమీల గాంధీ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకొని విధులు సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ రత్నకుమార్, ఎన్నికల ఉప తహశీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బడివైపు మరో అడుగు

విశాలాంధ్ర - భోగాపురం: మండలంలోని 72 ప్రభుత్వ 9 ప్రైవేటు పాఠశాలలో గురువారం ఉదయం 9 నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పూర్వ విద్యార్థులు, దాతలు, స్థానికులతో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించ బడుతుందని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో విద్యా నాణ్యత, అభ్యసన సామర్థ్యాల పెంపు, బడి వాతావరణం, వసతులు సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులతో" అమ్మ పేరుతో ఒక మొక్క" నాటటం ద్వారా మొత్తం 4670 మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని తెలిపారు. మొక్క నాటడం ద్వారా విద్యార్థికి గ్రీన్ పాస్పోర్ట్ అందజేస్తామని అన్నారు.మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు మరో అడుగు వేయాలని కోరారు.

గుండాలపేటలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర - డెంకాడ: గుండాలపేట గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని తెలుగు యువత ఉపాధ్యక్షులు బుగతరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల భూలోక అప్పుడు, రామిన ఆదప్పుడు, కాళ్ల రమణ, బుగత సన్యాసినాయుడు, రామిన రాజు, బుగత వంశీ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల విరాళం

విశాలాంధ్ర - భోగాపురం: 1982-83 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు భోగాపురం ఉన్నత పాఠశాలకు ఉదయం అసెంబ్లీ

కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌ను అందించారు. బుధవారం ఈ పరికరాన్ని పూర్వ విద్యార్థులు అడపా ప్రసాద్, రామజిన్ని శ్రీనివాసరావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వీకరించారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించిన పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

చీపురుపల్లిలో బొత్స జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి టీటీడీ కల్యాణమండపంలో శాసనమండలి ప్రతి పక్ష నేత బొత్స సత్యనారాయణ జన్మదినోత్సవ వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లానచంద్రశేఖర్ ముఖ్య అతిధులుగా హాజరై ఈ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. రాగోలు జెమ్స్ హాస్పిటల్ వారు నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపును వారు ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి బొత్స సత్యనారాయణ పుట్టినరోజు ఉత్సవాలు ప్రారంభించారు. జిల్లా వైస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 200 మంది యువకులతో బైక్ ర్యాలీగా కనకమహాలక్ష్మి కోవెలకి వెళ్లి బొత్స సత్యనారాయణ పేరు మీద కోవెలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్దులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యనారాయణ,

సీనియర్ నాయకులు సూర్యనారాయణ రాజు, రమణారాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు,తాడ్డి వేణుగోపాల్, కోట్ల వెంకటరావు,మీసాల విశ్వేశరావు, ధన్నాన జనార్ధన, కరిమజ్జి శ్రీనివాసరావు,పతివాడ రాజారావు, బెల్లాన త్రినాథరావు, ఇప్పిలి గోవిందరావు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కార్మికులపై మోడీ తీరు దారుణం
సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పీఏసీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పీఏసీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కామేశ్వరరావు అన్నారు. బుధవారం ప్రస్తుత పాలకులకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు రెడ్డి సత్యారావు, బి.రాము నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సెంట్రల్ బ్యాంక్ వద్ద నుండి గంటస్తంభం వరకు తిరిగి అక్కడి నుండి సెంట్రల్ బ్యాంక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.కామేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత 44 కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా చట్టాల్లో మార్పులు చేసి వేతన జీవులను కార్పొరేట్, పారిశ్రామికవేత్తలకు బానిసలుగా చేయడానికి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలంలో ఎందరో కార్మికులు ప్రాణాలు త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 8 గంటల పని హక్కుని సైతం పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఎన్నో ఏళ్లగా సహకార సంఘాలలో పనిచేస్తున్న పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. 2019 తర్వాత విధులకు హాజరైన ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలన్నారు. పీఏసీఎస్ ఉద్యోగులకు 62 సంవత్సరముల వయో పరిమితి పెంచాలన్నారు. ఉద్యోగులకు 2019, 2024 వేతన సవరణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ టి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న చంద్రబాబు

ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర -జామి: గత పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసారని, అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నంగా మారాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి భాటలోకి తీసుకువెళు న్నారని ఎస్కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి అన్నారు. బుధవారం మండలంలోని జెడివలస గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకున్నారు. గత పాలనకన్నా మెరుగైనరీతిలో పాలన తెచ్చారని పలువురు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధానకార్యదర్శి వద్రిరమణ, దనియాలపైడిరాజు, రాష్ట్ర వెలమకార్పోరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, తెలుగుయువత అధ్యక్షుడు రాయవరపు శంకరరావు,కొటాన విజయ్‌తోపాటు మండల స్థాయి నేతలు, గ్రామాల నేతలు పాల్గొన్నారు.

కేజీబివి అగ్నిప్రమాదంపై ఫైర్ ఆడిట్

విద్యార్థులు ఆందోళన చెందొద్దు
వెంటనే తరగతులు ప్రారంభిస్తాం: కలెక్టర్ డాక్టర్

విశాలాంధ్ర - కొత్తవలస: కొత్తవలస కెజిబివిలో జరిగిన అగ్నిప్రమాదంపై ఫైర్ ఆడిట్ నిర్వహించి, వెంటనే నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆయన బుధవారం ఉదయం కెజిబివి పాఠశాలను సందర్శించారు. కాలిపోయిన తరగతి గదులను, సామగ్రిని, చుట్టుప్రక్కల పరిసరాలను, పాఠశాల ఆవరణను సుమారు గంటపాటు పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడి, జరిగిన సంఘటనపై ఆరా తీశారు. సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి, కారణాలపై ప్రిన్సిపాల్ విజయకుమారిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కెజిబివిలో పరిస్థితులన్నీ బాగానే ఉన్నాయని, విద్యార్థులంతా పాఠశాలకు తిరిగిరావాలని కోరారు. గురువారం జరిగే ఉపాధ్యాయులు, తల్లితండ్రుల మెగా సమావేశాన్ని యథాతథంగా నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ పర్యటనలో డిఈఓ మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష ఏపిసి డాక్టర్ రామారావు, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, ఆర్‌డిఓ దీప్తి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, డిఎఫ్ఓ రామ్‌కుమార్, ఎస్-ఎస్ఏ ఈఈ హరిప్రసాద్, ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ స్వప్న, తాహసీల్దార్ అప్పల రాజు, ఎంపిడిఓ రమణయ్య, ఎంఈఓలు బి.శ్రీనివాసరావు, శ్రీదేవి పాల్గొన్నారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మాజీ మంత్రి బొత్స జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ మాజీ విద్యా శాఖ మంత్రి, సత్య విద్యా సంస్థల చైర్మన్ బొత్స సత్యనారాయణ జన్మదినం సందర్భంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వారి సౌజన్యంతో, సత్య కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగాల ఆధ్వర్యంలో శిబిరం జరిగింది. సత్య విద్యా సంస్థల సంచాలకులు డాక్టర్. ఎం.శశి భూషణరావు ప్రారంభించగా, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజలు నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా శశి భూషణరావు మాట్లాడుతూ సర్వేంద్రీయానం నయనం ప్రధానం అందువలన మన అందరం మన కళ్లను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం.ఉదయ్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి... కిలో చేపలు ధర ఎంత...?

- పవిత్ర కోనేరులో చేపలు పెంపకం
- కూలిపోయిన కోనేటి మండపాలు
- కోనేటి స్థలంలో అక్రమ నిర్మాణాలు
- నిద్రమత్తులో దేవాదాయశాఖ

విశాలాంధ్ర - పూసపాటి రేగ: చిన్న విగ్రహం కనపడితేనే దండం పెట్టకుండా వెళ్లరు హిందువులు. అలాంటిది తొమ్మిదో శతాబ్దానికి చెందిన పురాతన వేణుగోపాల స్వామి ఆలయంకి సంబంధించిన అతి పవిత్రమైన కోనేటిని కొంతమంది ప్రబుద్ధులు ఏకంగా చేపల పెంపకానికి లీజుకి ఇచ్చారంటే వాళ్ళు ఎంత సనాతన ధర్మ వ్యతిరేకులో చెప్పనవసరం లేదు. చుట్టూ సముద్రం నదీసంగమం అతి పవిత్రమైన స్థలం పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా ప్రకారం 9వ శతాబ్దం నాటి పురాతన వేణుగోపాల స్వామి ఆలయం నిత్యం పూజలందుకుంటున్నారు. ఈ ప్రసిద్ధ ఆలయం పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఉంది. శనిదోషం నివారణకు, అతి బాధలు అనుభవిస్తున్న వారు, ఉద్యోగాలకోసం మొక్కుకున్న వారు ఇలా ఎంతో మంది భక్తులు రోజూ ఈ ఆలయాన్ని

సందర్శించి వేణుగోపాల స్వామి దర్శనం చేసుకొని మొక్కలు తీర్చుకుంటారు. అయితే ఈ ఆలయానికి గ్రామంలో అనేక ఆస్తులు ఉన్నాయి. ఈ గుడికి వచ్చే భక్తులు స్థానాలు చేయటానికి, దేవుడి తెప్పోత్సవం చేయటానికి అప్పటిలో ఒక కోనేరు నిర్మించారు. 6.43 ఎకరాల విస్తీర్ణంలో మగటిపల్లి కోనేరు అనే పేరుతో సర్వే నెంబర్ 43 ఉంది. దీని చుట్టూ దేవాలయానికి చెందిన కొన్ని మండపాలు ఉన్నాయి. ఇది పురాతనమైనది కావటంతో శిథిలావస్థకు రాగానే కొందరు పెద్ద మనుషులమని చెప్పుకునే ప్రబుద్ధులు ఏకంగా చేపల చెరువుగా మార్చి చేపల పెంపకానికి ఇచ్చేసారు. కారి నరసియమ్మ అనే వ్యాపారికి 55 వేల రూపాయలకు మూడు సంవత్సరాలకి ఒప్పందం చేశారు. ఇంత జరిగినా దేవాదాయ శాఖకు చలనం లేదు. ఈ

మధ్య కాలంలో అమృత్ సరోవర్ పథకం క్రింద చెరువులు అభివృద్ధి కోసం నెల్లిమర్ల నియోజక వర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశానుసారం చెరువులు గురించి ఆరా తీయగా అక్కడి చేపల వ్యాపారి తాను డబ్బులిచ్చి చేపలు పెంచుతున్నాను ఎవరిని ఇక్కడికి రానివ్వనని అంటున్నాడు అంటే అక్రమార్కులకు అండదండలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది. ఇప్పటికైన దేవాదాయ శాఖ అధికారులు స్పందించి కోనేటికి పూర్వ వైభవం తేవాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయంపై దేవాలయ ఇఓ ఎం.జగదీశ్వరీని అడగగా కోనేరు మా గుడికి సంబంధించినది అని తగు చర్యలు నిమిత్తం రెండు నెలల క్రితం స్థానిక తహసీల్దార్‌కి లెటర్ ఇచ్చినట్టు తెలిపారు.

విశాలాంధ్ర
పేజీ :2
విజయనగరం
గురువారం 10, జూలై 2025

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం, గొర్లి సీతారాంపురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు.. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను అన్నిటినీ నెరవేర్చుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు కూడా త్వరలోనే అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంకు అంతా అండగా ఉండాలని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- రోడ్డెక్కిన అంగన్వాడీలు
- పెద్దఎత్తున ర్యాలీలు, నిరసనలు

విశాలాంధ్ర-వేపాడ : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి కార్యకర్తలు ఆయా ఆశా వర్కర్లు తమ విధులను బహిష్కరించి మండల కేంద్రంమైన వేపాడలో ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. బుధవారం సిఐటియు జిల్లా నాయకుడు చల్లా జగన్, జిల్లా రైతు సంఘం నాయకుడు చలుమూరి శ్యామ్, ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ముందుగా వల్లం పూడి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్,వెలుగు, ఉపాధి హామీ కార్యాలయాల వద్ద ర్యాలీ ప్రారంభించి ఎంపీడీఓ, తహసిల్దార్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకుడు చల్లా జగన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల కోసమే పనిచేస్తున్నాయి తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. గత 15ఏళ్లుగా కనీస వేతన చట్ట సవరణ జరగలేదన్నారు.కార్మికులకు ఎటువంటి హక్కులు లేని లేబర్ కోడ్‌లు తెచ్చారని తక్షణమే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఉద్యోగ భద్రత కల్పించి పెంచిన పని గంటలు తగ్గించాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ లీడర్లు ఉమా, మంగ లక్ష్మి, రమాబాయి,ఆశా వర్కర్ల యూనియన్ లీడర్లు సన్యాసమ్మ, కుమారి, శాంతి, అబద్ధం, ఆనంద్, ఈశ్వరమ్మ నాగేశ్వరరావు తదితర యూనియన్ నాయకులతో పాటు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

గజపతినగరం : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం గజపతినగరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు, స్కీం వర్కర్లు, అంగన్వాడీలు భారీ ప్రదర్శన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా లేబర్ కోడ్ రద్దు చేయాలని ఎనిమిది గంటలు పని పెంపుదల నిర్ణయం వెనక్కి తీసుకోవాలని స్కీం వర్కర్ల అందరికీ రెగ్యులర్ చేయాలని అన్ని రకాల కార్మికులకు కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని రవాణా కార్మికులకు శిక్షలు వేసే చట్టాలను వెనక్కి తీసుకోవాలని అసంఘటితంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు ద్వారా సక్రమంగా నిధులు ఖర్చు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి పథకం పనులు పగడ్బందీగా అమలు చేయాలని, గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సూర్య మహల్ జంక్షన్ బిజీ వరకు ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగనవాడి యూనియన్ లీడర్స్ ఎం సుభాషిని, ఈ జ్యోతి, కుమారి, హైమ మరియు ఆశా లీడర్స్ రాజేశ్వరి, అప్పలకొండ, సింహాచలం, లీల, భారతి

పంచాయతీ కార్మిక నాయకులు కనకరాజు, గోవిందు, కృష్ణ, నాగేష్ ఆటో యూనియన్ నాయకులు అప్పలనాయుడు, దాలినాయుడు, వీఆర్ఏ నాయకులు సింహాచలం గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ నాయకులు రాము, నూకరాజు, మూర్తి, కృష్ణ మధ్యాహ్న భోజన నిర్వాహక సంఘ నాయకులు పైడ్రాజు, లీల మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టీడీపీ నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాసులు పాల్గొన్నారు

కొత్తవలస : ప్రధాని మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తవలస మండల కేంద్రంలో కార్మిక సంఘాలు బుధవారం చేపట్టిన దేశావ్యాప్త సార్వత్రికసమ్మె విజయవంతమయ్యింది. సీఐటీయూ ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల నుంచి వందలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు, సోమనాథ్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, రైతాంగం పండించే పంటకు సీటు ప్లస్ 50 మద్దతు ధర చేయాలంటూ, స్కీం

వర్కర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్లుగా పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించి, కనీస వేతన చట్టాలను అమలు చేయకుంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మోడీ పాలనకు కార్మికులు గోరీకడతారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి అప్పారావు సిఐటియు నాయకులు కాకర తులసి, ఆర్.శంకరావతి, జిల్లా పాలరైతుల సంఘం ప్రధాన కార్యదర్శి గొంప కృష్ణమూర్తి హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాలు, అంగన్వాడి, ఆశా,మిడ్డేమీల్స్, హమాలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ సేవకులు, ఆటో కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : శ్రీ వేణుగోపాల స్వామి కోవెల సెంటర్ నుండి చర్చి సెంటర్ బజార్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ వరకు ప్రదర్శన జరిగింది. ఇందులో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, పి కె ఎస్, రైతు సంఘం, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం

భోజనం, వీఆర్ఏ, విఓఏ, మునిసిపల్, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు తూట్లు పొడుస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పాత విధానములో 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సామాజిక భద్రత చట్టం చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ,కాంట్రాక్టు బానిసత్వం రద్దు చేయాలని, స్కీం వర్కర్ల అందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,ప్రభుత్వ రంగ పరిశ్రమలు అమ్మొద్దు బ్యాంకులు ఎల్ఐసి ప్రైవేటీకరణ చేయొద్దు నినాదాలతో మారుమోగింది .ఈ సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కే విజయ్ గౌరి మద్దతు పలికారు. సిఐటియు నాయకులు పి. శంకర్రావు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు తమటాల అప్పలనాయుడు, ఐ ఎఫ్ టి యు పిల్ల లక్షణా అంగన్వాడి యూనియన్ నాయకులు కామేశ్వరి నిర్మల శాంతమ్మ రామలక్ష్మి సిఐటియు పుకుల మండలం నాయకులు జి లక్ష్మి రైతు సంఘం నాయకులు ఉడమల ప్రసాదు రెడ్డి తిరునాద్ పాల్గొన్నారు.

పొగాకు పదార్థాలు విక్రయంపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు

- పొగాకు మత్తు పదార్థాలు విక్రయిస్తే సహించేది లేదు
- సర్కిల్ ఇన్స్పెక్టర్ వి ఎన్ మూర్తి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : పట్టణంలోని వివిధ విద్యాసంస్థల చుట్టూ పాన్ షాపు, అంగళ్లపై పోలీసులు హఠాత్తు తనిఖీలు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ %ఎ.చీ%. మూర్తి నేతృత్వంలో సబ్-ఇన్స్పెక్టర్లు శేఖర్, గంగారాజు తదితరులు మూడు టీమ్లుగా విభజనై, స్కూళ్లు, కళాశాలలకు 100 మీటర్ల రేంజ్లో ఉన్న దుకాణాలను సర్వే చేశారు. ఈ కార్యాచరణలో పొగాకు ఉత్పత్తులు (సిగరెట్లు, బీడీలు, చుట్టలు) విక్రయిస్తున్న వ్యక్తులకు హెచ్చరికలు జారీ చేసి, నియమాల ఉల్లంఘనకు జరిమానాలు విధించారు. స్కూళ్లు, కళాశాలల సమీపంలో పొగాకు పదార్థాలు లేదా గంజాయి విక్రయించడం, రవాణా చేయడం చట్టవిరుద్ధం. ఇకపై ఇలాంటి పరిస్థితులు కనిపిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మత్తు పదార్థాలు (గంజాయి) అక్రమ విక్రయం లేదా రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేసి, క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ చర్యలు విద్యార్థుల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని సురక్షితం చేయడానికి పోలీస్ విభాగం తీసుకున్న నిర్ణయంగా చెప్పవచ్చు.

జాతీయ మానవ హక్కుల చైర్మన్‌కు లేఖలు రాసిన జిందాల్ భూ నిర్వాసితులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : జిందాల్ స్టీల్ ప్లాంట్ కారణంగా భూముల నుంచి బహిష్కృతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన భూ నిర్వాసితులు, బుధవారం మధ్యాహ్నం నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్హెచ్ఆర్సీ)కి పోస్ట్ ద్వారా విన్నపాలు పంపారు. శృంగవరపుకోట మండలం బొడ్డవర గ్రామానికి చెందిన ఈ నిర్వాసితులు, తమ హక్కుల కోసం జాతీయ మానవ హక్కుల చైర్పర్సన్కు లేఖ రాశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్వాసిత హరిజన, గిరిజన రైతులు, గత 20 రోజులుగా మా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్న ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని. మేము మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ రఘురాజు, ఎమ్మెల్యే లలిత కుమారి, డీసీఎంస్ చైర్మన్ గొంప కృష్ణ తదితర ప్రజాప్రతినిధులకు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ల చైర్మన్లకు మా ఫిర్యాదులు తెలియజేశాము. కానీ ఇప్పటివరకు ఎవరి నుంచీ ఏమాత్రం భరోసా రాలేదు అని విషాదం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వం, పాలక వర్గాలు తక్షణం చర్య తీసుకోవాలని భూనిర్వాసితులు డిమాండ్ చేశారు.

జీవితానికి దారి దీపం- దైవానికి ప్రతిరూపం గురువు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గురువు కంటికి కనిపించి మనముందు నడయాడే దైవమని, దైవానికి ప్రతిరూపం గురువు అని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సాయి సత్సంగ సేవాసంఘం వ్యవస్థాపకులు ఉపద్రష్ట వేంకట వరప్రసాద్ పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి, కుసుమంచి ఫౌండేషన్ సంయుక్తంగా ఫూల్‌బాగ్‌లో కుసుమంచి ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చీకటి నుండి వెలుగుకు దారి చూపేది గురువు అని, గురుశిష్య బంధం ఎంతో పవిత్రమైనదని,

ఆధ్యాత్మిక పథంలో గురువు పాత్ర చాలా ప్రధానమైనదని, గురువు అనుగ్రహం లేనిదే ఏదీ అర్థం కాదని, దేనినీ సాధించలేమని, గురువు చేసిన మహోపకారానికి జిజ్ఞాసువులైన, శ్రద్ధావంతులైన శిష్యులు ప్రత్యుపకారాన్ని చేయలేరని అన్నారు. ఈ సందర్భంగా వేంకట వరప్రసాద్‌ను, కంచర్ల రాజేశ్వరరావును తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, కుసుమంచి ఫౌండేషన్ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి టి మార్కెట్ పూర్వ అధ్యక్షులు పులిపాటి రామారావు, ధవళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడులు

వ్యవసాయ అధికారిణి ఎం.స్వాతి

విశాలాంధ్ర-వేపాడ : ఖరీఫ్ సీజన్లో వరివేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చునని మండల వ్యవసాయ అధికారిణి ఎం. స్వాతి అన్నారు. మండలంలోని వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సుడోమోనాస్తో విత్తన శుద్ధి చేయాలని సూచించారు.అలాగే వరి నాడుమడులలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.అలాగే రైతులు వరి పంటకు ఇన్సూరెన్స్ కింద రూ. 200లు కట్టుకుంటే ఎకరాకు రూ.40 వేలు బీమా వర్తిస్తుందని అన్నారు.వరి పంటకు ఇన్సూరెన్స్ చేసుకునే రైతులు ఆగస్టు 15వ తేదీ వరకు వ్యవధి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా మీ సచివాలయ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ సీ.ఎన్. ఎఫ్, వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

'సుపరిపాలన ముందడుగు' నిర్వహణ

విశాలాంధ్ర-డెంకాడ : పెదతాడివాడ గ్రామంలో నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు ఆదేశానుసారం మరియు మండల నాయకులు మాజీ జడ్పీటీసీ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పతివాడ సాగర్‌బాబు ఆధ్వర్యంలో సుపరిపాలన ముందడుగులో బాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు విది విదానాలు జరుగుతున్న ప్రభుత్వ పనులను ఇంటి ఇంటి కి ప్రజలు వివరించారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోరాడ వెంకటరమణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

రైతులకు పండ్లతోట పెంపకానికి ఉపాధి హామీ నిధులు

ఏపీఓ పి.ఆదిలక్ష్మి

విశాలాంధ్ర-వేపాడ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా రైతులకు పండ్ల తోట పెంపకానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఏపీఓ పి.ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని కొండ గంగుపూడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులతో రైతు పొలంలో కొబ్బరి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సన్న చిన్నకారు రైతులు 0.25 సెంట్లు నుంచి 5 ఎకరాల లోపు కలిగిన రైతులకు కొబ్బరి, మామిడి, జీడి,సపోటా,నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్,మొక్కలను ఉపాధి హామీ నిధులు ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మొక్కలు వేసిన మూడు సంవత్సరాల వరకు సంరక్షణ కొరకు నిధులు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చల్ల వెంకటరావు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు ఎం.చంద్రరావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది

విశాలాంధ-డెంకాడ : మండలంలోని చొల్లంగిపేట గ్రామపంచాయతీలో బుధవారం వ్యవసాయ అధికారి టి సంగీత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు రైతులకు ఒక బస్తా వరి విత్తనాలు విత్తన శుద్ధి బీజామృతంతో చేసుకోవడం వల్ల పలు రకాల చీడపీడలు ఆశించకుండా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కోరాడ కనకరాజు వ్యవసాయ సహాయకురాలు లలిత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ జేఏసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్కిల్, డిస్కమ్, జెన్కో,ట్రాన్స్కో ఆఫీసుల వద్ద బోజన విరామ సమయం లో ధర్నా పిలుపులో భాగంగా బుధవారం విజయనగరం సర్కిల్లో ఉన్న యూనియన్లు అసోసియేషన్లు దాసన్నపేట విద్యుత్ భవన్ కార్యాలయం వద్దదర్నా నిర్వహించారు. ఈ దర్నాలో ఎపి విద్యుత్ జెఎసి చైర్మన్ సురగాల లక్ష్మన్, మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను మానుకోవాలని విద్యుత్ సంస్థలో పెండింగ్‌లో వున్న 4 డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. విద్యుత్ ఉద్యోగులందరికీ పెన్షన్ సదుపాయం కల్పించాలని, గ్రేడ్ 2 జూనియర్ లైన్మెన్ లను రెగ్యులరైజ్ చేయాలన్నారు.,కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పే ఆరియర్‌లు ఇచ్చి పర్మినెంట్ చేయాలి డిమాండ్ చేశారు. కన్వీనర్ బండారు రాజేష్ కుమార్ వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు విద్యుత్ రంగం ప్రైవేటీకరణ, స్మార్ట్ మీటర్లు రద్దు, విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై ప్రసంగిస్తూ ఉద్యోగులు, కార్మికులు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సర్కిల్‌లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల నాయకులు సత్యనారాయణ, పి.అప్పలస్వామి,నాయుడు కార్మికులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ విద్యార్థులను అభినందించిన జేసీ సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్రీయ విద్యాలయ విజయనగరం లో విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ మీటింగ్ జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో, గత సంవత్సరం పరీక్షలలో, క్రీడలలో విద్యాలయ సాధించిన అత్యుత్తమ ఫలితాలను ఆయన ప్రశంసించారు.విద్యాలయ సాధించిన వంద శాతం ఫలితాలను అభినందిస్తూ, ఈ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యాంశాలు, క్రీడలతో పాటు కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేకమైన తరగతులు నిర్వహించాలని, అలాగే విద్యార్థులు మరింత మెరుగైన మార్కులు / గ్రేడ్స్ సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. పిల్లలలో ఇంగ్లీష్ మరియు హిందీ భాషా నైపుణ్యాలు పెంపొందించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు అందించారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా పాటుపడాలని వారిలో ఉత్తేజం నింపారు.పి ఎం శ్రీ పథకంలో భాగంగా విద్యాలయలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని సమీక్షించారు. విద్యాలయ అభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలలో జిల్లా యంత్రాంగం తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిలీప్ మోడీ, జి.వి. చిట్టి రాజు, పి.డి. మెప్మా మరియు విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయిల్ బాల్స్ తయారీ ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర--విజయనగరం : నగరంలో దోమల వృద్ధిని నియంత్రించేందుకు ప్రజారోగ్య సిబ్బంది ఆయిల్ బాల్స్ తయారీ ప్రక్రియను ప్రారంభించారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి సూచనలతో పారిశుద్ధ్య సిబ్బంది ఆయిల్ బాల్స్‌ను తయారుచేస్తున్నారు. దోమలు వృద్ధి కేంద్రాలను నశింపజేయడానికి ఆయిల్ బాల్స్‌ను వినియోగిస్తారు. చెరువులు, కుంటలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్‌ను విడిచిపెడతారు. అయితే గతంలో ఈ తరహా ఆయిల్ బాల్స్‌ను నేరుగా విడిచిపెట్టడంతో అవి నీటిలో మునిగిపోయి ఆశించిన ఫలితాలు వచ్చేవి కాదు. దీంతో నూతన విధానంతో ఈసారి గోనె సంచుల గుడ్డలను ఆయిల్ తో ముంచి ఐదు రోజులు పాటు నానబెట్టి ఆ తర్వాత నీటి నిల్వలలో విడిచి పెట్టేందుకు సమయతమవుతున్నారు. దీనివల్ల మంచి ఫలితాలు రావచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందుకు గల ప్రధాన కారణమైన దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా చెరువులు, కుంటలు వంటి

నీరు నిలువ ప్రాంతాలలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆయిల్ బాల్స్ ను విడిచిపెట్టనున్నామని వివరించారు. ప్రజలు కూడా తమ పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐబి ఈ ఏ ఆధ్వర్యంలో పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ రీజినల్ సెక్రెటరీ ఆర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులు , భీమా సంస్థలు బలోపేతం, బ్యాంకుల ప్రైవేటీకరణ, ఎల్ఐసి లో పెట్టుబడులు ఉపసంహరణ ఆపడం చేయడం, భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెంపు రద్దు చేయడం, ప్రభుత్వ రంగ జనరల్ భీమా కంపెనీలను ఒకే సంస్థగా విలీనం చేయడం, ప్రభుత్వ సంస్థలలో మరిన్ని నియామకాలు జరగాలన్నారు. ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ ప్రసాద్ . కనెరా బ్యాంకు, ఆర్ రాజశేఖర్ యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రీజినల్ సెక్రటరీ, శ్రవణ్ కుమార్, భానోజీ రావు, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య విధానం అమలు తీరును కమిషనర్ ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర - విజయనగరం : నగరంలో సంపూర్ణ పారిశుద్ధ్య విధానం అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి కొండపల్లి సంబంధ మూర్తి పారిశుద్ధ్య విధానం అమలు తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా రాత్రిపూట నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమాల తీరును గమనించారు. రాత్రి సమయంలో చేపట్టే పారిశుధ్య విధానానికి సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అయితే స్థానిక కన్యక పరమేశ్వరి ఆలయ సమీపంలో ఓ దుకాణ సముదాయం వద్ద రహదారిపై విచ్చలవిడిగా అధిక మొత్తంలో చెత్తాచెదారాలు పడవేయడానికి గమనించారు. తక్షణం పారిశుధ్య పర్యవేక్షకుడిని పిలిచి చెత్తను రహదారిపై వేసిన సదరు దుకాణ యజమానికి అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. అలాగే ఈరోజు ఉదయం కొంతమంది వీధివిక్రయదారులు గంటస్తంభం ప్రాంతంలో వ్యర్థాలను రహదారులపై వేయడాన్ని గమనించిన పారిశుధ్య సిబ్బంది వారికి అపరాధ రుసుములను విధించారు.

పట్టణంలో ఎమ్మెల్యే బేబీ నాయన సొంత నిధులతో మరమ్మతు పనులకు శ్రీకారం

మున్సిపల్ చైర్మన్ శరత్‌బాబు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం రాజా కాలేజీ రోడ్డు చాలా కాలం గా మరమ్మత్తులు గురై నందున అటువైపు పోవు వాహనదారులు, పాద చారులు తీవ్ర ఇబ్బందులు కు గురి అగుచున్నందున ప్రస్తుతం ఎమ్మెల్యే బేబీ నాయన చొరవ తీసుకొని వారి యొక్క సొంత ఖర్చు లుతో సదరు పనిని మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో చేపట్టుటకు మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పురపాలక సంఘం వారికి సూచించియున్నారు. అందుపై మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు సదరు పనిని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించ వలసినదిగా ఆదేశించారు. బుధవారం రోడ్డు మరమ్మత్తులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు, పురపాలక సంఘం అధికారులు పర్యవేక్షణలో ప్రారంభించారు .ప్రారంభమైన పనిని ప్రజలకు మరియు వాహనదారులకు ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని సంభందిత ఇంజనీరింగ్ విభాగపు అధికారుల వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ ,అసిస్టెంట్ ఇంజనీర్లు ఈశ్వర గుప్తా, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ-నామినేషన్ ప్రక్రియను ప్రారంభించిన ఆప్కాస్ జనరల్ మేనేజర్

విశాలాంధ్ర - విజయనగరం : ఆప్కాస్ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ వివరాలలో మార్పులు, చేర్పులు చేయడంతో పాటు ఈ-నామినేషన్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించే నిమిత్తం ఆప్కాస్ జనరల్ మేనేజర్ నాగప్రసాద్ బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సాదరంగా ఆహ్వానించి, దుస్సాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంతో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ-నామినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ వివరాలలో మార్పులు చేర్పులను చేయించుకున్నారు. తప్పనిసరిగా ఈ నామినేషన్ విధానాన్ని నమోదు చేయించుకోవాలని, అలాగే ఇంకా మిగిలి ఉన్న ఉద్యోగులు త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, ఆప్కాస్ జనరల్ మేనేజర్ నాగప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బొబ్బిలి: పట్టణంలో బుధవారం జరిగిన విస్తృత స్థాయి సమావేశం అనంతరం పట్టణం సూర్య రెసిడెన్సీలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ముఖ్య నాయకులు సమక్షంలో కటింగ్ చేసి బొత్స సత్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ , పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నేడే మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్

బడి పండగకు ముస్తాబైన పాఠశాలలు
2232 పాఠశాలలు, 180 జూనియర్ కళాశాలల్లో జరగనున్న కార్యక్రమాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పాఠశాలల్లో పండగ వాతావరణం కనపడుతోంది. బడి పండగకు పాఠశాలన్నీ ముస్తాబైనాయి. జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పిల్లల చదువు, ఆరోగ్యం, బాగోగుల కోసం తల్లి దండ్రులు ఉపాధ్యాయులతో కలసి చర్చించడానికి సిద్ధం అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా రెండో ఏడాది పేరెంట్స్ టీచర్స్ మీట్ జరుగుతోంది. గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే జరిగిన ఈ కార్యక్రమాలు ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో కూడా నిర్వహించడం విశేషం. జిల్లా వ్యాప్తంగా 2232 పాఠశాల నుండి 2,10,377 మంది విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలసి హాజరు కానున్నారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కూడా ఈ పిటిఎమ్ సమావేశాలు నిర్వహించనున్నారు. జిల్లాలో నున్న 180 జూనియర్ కళాశాలల నుండి 38,478 మంది విద్యార్థులు వారి తల్లి, తండ్రి తో సహా హాజరు కానున్నారు. పిల్లలే ఆహ్వానాలను తల్లి దండ్రులకు అందించడం, ఆహ్వానంతో పాటు ఒక ఫార్మాట్‌ను కూడా ఇవ్వడం, తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి తిరిగి సమర్పించేలా రూపొందించారు. దీని ద్వారా విద్య, వసతులపై తల్లిదండ్రుల అభిప్రాయాల్ని తెలుసుకునే అవకాశం కలుగుతుంది. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల చర్చ జరుగుతుంది. టీచర్, స్టూడెంట్, పేరెంట్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుంది. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల ద్వారా పిల్లలకు అందజేసిన యూనిఫారం లను, బూట్లను పిల్లలు తప్పకుండ ధరించి ఈ మెగా మీట్ కు రావాలని ఇప్పటికే విద్యా శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. ఉదయం 9 గంటల నుండి తరగతి గదుల్లో ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ అనంతరం తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తారు.

పలు పోటీలు:

గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారు. అలాగే పూర్వ విద్యార్థులను, అక్కడే చదివి ఉన్నత స్థానాల్లో నిలిచిన గొప్ప వ్యక్తులను కూడా ఆహ్వానించి సన్మానించడానికి ఏర్పాట్లను గావించారు. పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసీ పలు పోటీలను నిర్వహించడం, అలాగే తల్లి దండ్రులకు కూడా రంగోలి, టగ్ అఫ్ వార్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను కూడా అందజేయడా నికి పాఠశాల యాజమాన్యాలు ఏర్పాట్లు చేసారు.

తల్లి పేరుతో ఒక మొక్క :

తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్ గా ప్రభుత్వం తీసుకుంది. పాఠశాల ఆవరణ లో కానీ, లేదా వారి ఇంటి వద్దగానీ మొక్క నాట వచ్చునని , అందుకోసం లీప్ యాప్ లో లాగిన్ అయి

వారి పేరును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

రికార్డు స్థాయిలో నిర్వహిస్తున్నాం
జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

ఈ ఏడాది మెగా టీచర్స్ పేరెంట్స్ మీట్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒకే రోజు అన్ని పాఠశాలల్లో రికార్డు స్థాయి లో నిర్వహిస్తున్నాం. గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలలలోనే నిర్వహించాం. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో కూడా నిర్వహిస్తున్నాం. గత ఏడాది కేవలం తల్లి లేదా తండ్రి ఒక్కరే పాల్గొన్నారు. ఈ ఏడాది ఇద్దరినీ తప్పనిసరిగా పాల్గోనేలా ఆహ్వానాలు పంపడం జరిగింది. విద్యా శాఖ ద్వారా కాకుండా ఇతర శాఖల ద్వారా డాక్యుమెంటేషన్ చేయించి , గిన్నిస్ రికార్డు కోసం ప్రయత్నం చేస్తున్నాం. పిల్లల, పాఠశాల భవిష్యత్తు పై జరిగే చర్చల్లో తల్లి దండ్రులంతా తప్పనిసరిగా హాజరు కావాలి. జిల్లా అంతటా జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులంతా హాజరై జయప్రదం గావించాలి.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని కొర్నాన చిట్టిబాబు అన్నారు. బుధవారం వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నాయకులు కార్యకర్తలు కలసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేవిషయం పైమహిళలును అడిగి తెలుసుకున్నారు. కొంత మంది మహిళలు తమ వార్డులల్లో కనీసం తాగునీరు లేక ఇక్కడ మహిళలు అల్లాడు పోతున్నారని, అంతేకాకుండా గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు లేక రాత్రి వేళల్లో రోడ్లపైకి రావాలన్న జనం భయ పడుతున్నారని, ఒక్కరుకూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు అన్ని పథకాలు అందేలా చేస్తామని వారు హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందన్నారు.

త్రీ మెన్ కమిటీ చైర్మన్‌గా ముసలి నాయుడు

విశాలాంధ్ర - మెంటాడ: మండలంలో మెంటాడ పిఏసిఎస్ త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా గొర్లె ముసలి నాయుడును కూటమి ప్రభుత్వం నియమించింది. డైరక్టర్లుగా రెడ్డి ఆదినారాయణ, మణిపూరి రామచంద్రుడు, జక్కువ సొసైటీ చైర్మన్‌గా ఆరనీపల్లి సత్యం, డైరెక్టర్లుగా కుంచు వెంకటరమణ, బాయి వెంకటరావులను నియమించింది. వీరి నియామకం వల్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ముసలి నాయుడు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి, రైతులకు అన్ని రకాలుగా తోడ్పాటు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమైన పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - బాడంగి: పంచాయతీ పరిధిలో చేయవలసిన ముఖ్యమైన పనులపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలని పిడి శారదా దేవి తెలిపారు. బాడంగి, తెర్లాం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం మరియు ఓరియన్టేషన్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ప్రయారిటీ పనులపై అవగాహన కల్పించి ప్రతి గ్రామపంచాయతీలో ఫార్మ్ పాండ్స్, హార్టికల్చర్, కంపోస్ట్ ఫిట్స్, అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న ,చిన్న కారు రైతులకు ఎస్టిమేట్స్ వేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాడంగి,తెర్లాం మండలం ఉపాధి హామీ పథకం పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: 2029లో జరుగు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రావడానికి ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు కూటమి ప్రభుత్వం పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణం సూర్య రెసిడెన్సిలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్‌లు పాల్గొని మాట్లాడారు . గతంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం అందించడం కోసం పోటీ పడితే. ఈ రోజు ఈ కూటమి నాయకులు అవినీతిలో కూటమి నేతలు పోటీ పడుతున్నారని ఆరోపించారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి సోదరులు శంబంగి వేణు గోపాల నాయుడు, మండల అధ్యక్షురాలు శంబంగి లక్ష్మి వేణు గోపాల నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, తదితరులు పాల్గొన్నారు.

పారా స్పోర్ట్స్ ద్వారా దివ్యాంగులకు బంగారు భవిష్యత్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పారా క్రీడాకారులకు అద్భుతమైన అవకాశాలను కల్పిస్తుందని, పారా స్పోర్ట్స్ ద్వారా దివ్యాంగులకు బంగారు భవిష్యత్ ఉంటుందని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.దయానంద్ తెలిపారు. బుధవారం నాడు అసోసియేషన్ సాయి కొరియన్ క్యాంపస్ ఛాలెంజ్ స్కూల్‌లో నిర్వహించిన పారా స్పోర్ట్స్ అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పారా స్పోర్ట్స్ చైతన్య యాత్ర కరపత్రాలను విద్యార్థులు, సిబ్బంది తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక, శారీరక వికాసం కల్గుతుందని అన్నారు. చదువుతో బాటు క్రీడలు అవసరమని అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జి. ఓ. నంబర్ 4 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో 3 శాతం ఉద్యోగాలను ఎటువంటి రాత పరీక్ష గాని, ఇంటర్వ్యూ గాని లేకుండానే విద్యార్హతను బట్టి నేరుగా కల్పిస్తుందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన వారికీ ఇది అద్భుతమైన అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఛాలెంజ్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ శర్మ, అసోసియేషన్ సాయి కొరియన్ మెంబెర్ ఎం. ఎస్. నాయుడు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఎస్. కోట ప్రతినిధి పూసపాటి ప్రతాప్ వర్మ, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జింకు లోపాన్ని గుర్తించాలి

విశాలాంధ్ర - బాడంగి : వరి నారు మళ్లులో జింక్ లోపాన్ని సకాలంలో రైతులు గుర్తించాలని వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్ కోరారు. గజరాయునివలస గొల్లది గ్రామాల్లో మండల వ్యవసాయధి బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం వరి నారు మళ్ళు యాజమాన్యం గురించి రైతులు కి వివరించారు,జింక్ లోపాలు అక్కడక్కడ గమనించి లోప నివారణకు చిలామిన్ జింక్ -2గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి నారుమడి మొత్తం తడిచేలా పిచికారీ చేసుకోవాలన్నారు. కౌలు, శిస్తూ లు చేస్తున్న రైతులు తప్పనిసరిగా గ్రామ రెవిన్యూ అధికారి నుండి కౌలు పత్రాలు ఆర్ బి కే సిబ్బంది దగ్గర నమోదు చేపించుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్ అవుతున్నందున రైతులు ఆర్ డి క సిబ్బందినిగ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాంబాబు, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర.రాజాం: రాజాం నియోజకవర్గ ఇంచార్జ్ తలే రాజేష్ అధ్యక్షతన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను),మాజీ పార్లమెంట్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పి.ఏ.సి సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్ మోహన్ రావు,పరిశీలకులు కిల్లి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య హాజరయ్యారు.బాబు షూరిటీ మోసం గ్యారంటీ-చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమం మండల స్థాయి మరియు గ్రామ, వార్డు స్థాయిలో విజయవంతం చేసి బాబు మోసపూరిత పాలనపై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ చేశారు. నాలుగు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ హెూదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్దేశిత జోన్‌లలోనే వీధి విక్రయాలు

విశాలాంధ్ర - విజయనగరం: నగరంలో నిర్దేశించిన జోన్లలో మాత్రమే వీధివిక్రయాలు నిర్వహించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. బుధవారం కార్యాలయంలో వీధివిక్రయదారుల కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరంలో నిర్దేశించిన మూడు జోన్లను ప్రకటించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందరి సమ్మతంతో జోన్లను ఏర్పాటు చేసామన్నారు. రెడ్, గ్రీన్, అంబర్ జోన్ వంటి మూడు రకాల జోన్లను ఏర్పాటు చేసి తద్వారా వీధివిక్రయాలు సాగించుకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. రెడ్ జోన్ పరిధిలో కలెక్టరేట్ జంక్షన్ నుంచి ఎస్పీ కార్యాలయం వరకు, మయూరి జంక్షన్, బాలాజీ జంక్షన్, ఎంఆర్ కాలేజ్ జంక్షన్ నుండి రాజీవ్ స్టేడియం వయా నగరపాలక సంస్థ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ ఇన్ మరియు అవుట్ సైడ్ గేట్లు, కోట జంక్షన్ నుండి గుమ్చీ రోడ్, జిల్లా కోర్టు పరిధి ప్రాంతాలను రెడ్ జోన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాలలో ఎక్కడా కూడా వీధివిక్రయాలు కొనసాగించరాదని స్పష్టం చేశారు. అలాగే గ్రీన్ జోన్‌గా దాసన్నపేట రైతు బజార్, బొంకులదిబ్బ, అన్ని ఉడా కాలనీలు, వివేకానంద కాలనీ, అలకానంద కాలనీ, బీసీ కాలనీ, వీటి అగ్రహారం, ప్రదీప్ నగర్ కాలనీ, బాలాజీ నగర్, తోట పాలెం, బాబా మెట్ట, అన్ని నివాశిత ప్రాంతాలలోనూ, గణేష్ టెంపుల్ రహదారులను గ్రీన్ జోన్ గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాలలో నిత్యం వీధివిక్రయాలు కొనసాగించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. అలాగే అంబర్ జోన్ కింద మూడు లాంతర్ల జంక్షన్, లోవర్ ట్యాంక్ బండ్ రోడ్డు నుండి ఐనాక్స్ వరకు, ఎస్బిఐ జంక్షన్ నుండి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు, గురజాడ స్కూల్ జంక్షన్, గూడ్స్ షెడ్ రోడ్డు, కోడి రామ్మూర్తి వ్యాయామశాల దక్షిణ వైపు, గంటస్తంభం నుండి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు, రైల్వేస్టేషన్ రోడ్, ఎంజీ రోడ్, అంబటి సత్రం రోడ్, ఆర్ అండ్ బి రైతు బజార్ రోడ్డు ప్రాంతాలను అంబర్ జోన్లుగా ప్రకటించడం అయినదని అన్నారు. గుర్తించిన వీధివిక్రయదారులు 150 రూపాయలను తమ సిబ్బందికి చెల్లించి, రసీదు పొందవలెనని చెప్పారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ సిహెచ్ సూరి నాయుడు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, కార్పొరేటర్ కుర్రోడు రాధామని, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు సూర్యకుమారి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పువ్వాడ ఆంజనేయ వర్ధన్, డిసిసిబి మేనేజర్ ఏబీఎన్ రాజు, టిపిఆర్ఓ సింహాచలం, వీధివిక్రయదారుల సంఘం అధ్యక్షుడు సోము రాజు తదితరులు పాల్గొన్నారు.

గరివిడిలోని వెటర్నరీ కాలేజీని కేంద్రం గుర్తించడం పట్ల మంత్రి కొండపల్లి హర్షం

విశాలాంధ్ర - విజయనగరం: జిల్లాలోని గరివిడిలో ఉన్న వెటర్నరీ సైన్స్ కాలేజీకి కేంద్ర ప్రభుత్వం గుర్తించడం పట్ల రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికార సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు తమ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయటం, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర పశు సంవర్ధ శాఖ మంత్రి, కార్యదర్శిని అభ్యర్థించటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం ఆ కళాశాలకు అనుమతిని మంజూరు చేయటం అభినందించాల్సిన అంశమని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాలిక అవసరాలను తీర్చేందుకు స్థాపించిన ఈ కళాశాలలో గతంలో మొదటి మరియు రెండవ సంవత్సరాల విద్యార్థులకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%ఎజ×%) గుర్తింపు కల్పించింది. మిగిలిన మూడవ, నాలుగవ సంవత్సరాల గుర్తింపును నేడు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ గుర్తింపు వల్ల ప్రస్తుతం 1వ సంవత్సరం నుండి 4వ సంవత్సరం వరకు విద్యార్థులు గరివిడిలోనే చదువు కొనసాగించే అవకాశం కలుగుతుందని చెప్పారు. పలితంగా గరివిడి వెటర్నరీ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును రక్షించడమే కాకుండా, ప్రాంతీయ వెటర్నరీ విద్యా వ్యవస్థను బలోపేతం చేయగలిగామని మంత్రి అభిప్రాయపడ్డారు. గరివిడి కళాశాలకు గుర్తింపు కోసం ప్రయత్నించి, సాధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, అధికార యంత్రాంగానికి, గుర్తింపు ఇవ్వటంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

గుర్ల వైసీపీ కార్యాలయంలో ఘనంగా బొత్స జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుర్ల: మండల కేంద్రంలో గల వైస్సార్సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు నేతలకు అండగా ఉంటున్న ప్రియతమ నేత ఎప్పుడు పిలిస్తే అప్పుడు పలికే నాయకుడు మన బొత్స సత్యనారాయణ ఓటమికి కారణాలు మనందరం అన్వేషించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఇలాంటి నాయకుడు మనవి ఎప్పుడూ చూడలేదని తెలుగు రాష్ట్రాల్లో ఎదురులేని మనిషి ముక్కుసూటిగా వ్యవహరించే తత్వం ఉన్న నాయకులు ఓడిపోవడం పట్ల తామంతా విచారణ వ్యక్తం చేస్తున్నట్లు దీని గల కారణాలు గ్రామస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో అన్వేషం చేసుకుని మరల ఇలాంటి అపజయాలు పునరావృతం కాకుండా చూసుకున్న బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆయనతోపాటుగా ఆయన మేనల్లుడు చిన్న శ్రీను కూడా మనకు అన్ని విధాలుగా సపోర్టుగా ఉంటూ మనకు వెన్నంటే ఉండే నడిపిస్తున్న నాయకులు ఉన్నంతకాలం పట్టు కోల్పోకుండా కార్యకర్తలకు ఎటువంటి ఆపద వచ్చిన సమిష్టిగా పోరాడి సాధించుకుందామని అన్నారు.ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రతి ఒక్కరు అకాక్షించారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె .వి. సూర్యనారాయణ రాజు, ఆర్టిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెంగువ మధుసూదన్ రావు వైకాపా నేతలు ,బెల్లాన బంగారు నాయుడు , వరద ఈశ్వర్ రావు , బోల్ల మణి,తోట తిరుపతిరావు, అట్టాడ రామకృష్ణ, జమ్ము స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిరి సహస్ర (సిరమ్మ) ఆధ్వర్యంలో బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు, మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) జన్మదిన వేడుకలను ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) బుధవారం నిర్వహించారు.ముందుగా ఉత్తరాంధ్ర ఇల వేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి బొత్స సత్తి బాబు పేరు మీద పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం పేదవారికి చీరలు, ప్రసాదం పంపిణీ చేశారు.నగరం లోని డెఫ్ %ఉ% డంబ్ స్కూల్ లో కేకు కట్ చేసి స్కూల్ పిల్లలందరికి బ్యాగ్స్ పంపిణీ చేసి, అందరికి మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. సిరిసహస్ర రైసింజ్ ప్యాలస్ నందు ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) కేకు కటింగ్ చేసి, సుమారు 100 మంది నిరుపేదలకు కిరాణా సామాగ్రిని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జ్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశం జెసి ఛాంబర్‌లో బుధవారం జరిగింది. పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ సూచనలు, కేటాయించిన బడ్జెట్‌కు అనుగుణంగా, త్వరలో జరగబోయే సర్వసభ్య సమావేశం గురించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలు, నిధుల కేటాయింపుపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జెసి సేతుమాధవన్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిలో భాగంగా ఆన్‌డిమాండ్ పుస్తకాల కోసం రూ.3లక్షలు, బిల్డింగ్ నిర్మాణానికి రూ.50లక్షలు, ఇతర పుస్తకాల కొనుగోలుకు రూ.లక్ష కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో వయోజనవిద్యాశాఖ ఇన్‌ఛార్జి డిడి ఎస్.సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జి డిపిఆర్ఓ ఎం.మల్లేశ్వర్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.లక్ష్మి, డివిజనల్ పంచాయితీ అధికారాణి శిరీష, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



11న జేపీసీ అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకు రాక

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ఏపీ ఎన్జీవో అధ్యక్షులుగా జె ఏ సి చైర్మన్ గా ఎన్నిక కాబడిన కామ్రేడ్.విద్యాసాగర్, రాష్ట్ర ఏపీ ఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా జేపీసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఎన్నిక కాబడిన కామ్రేడ్.డివి రమణ మొదటిసారిగా 11వ తేదీ శుక్రవారం విజయనగరం జిల్లా కు పర్యటనకు రాబోతున్నారని జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్ బాబు, కార్యదర్శి సురేష్, సహా అధ్యక్షులు జీ.వి.ఆర్.ఎస్ కిషోర్లు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు జిల్లా లోకి ప్రవేశించడం జరుగుతుందని, 10 .30 గంటలకు వీటి అగ్రహారం వై జంక్షన్ నుండి జడ్పీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు జెడ్ పి సమావేశ మందిరంలో జిల్లా, తాలూకా యూనిట్ కార్యవర్గం తోను, జె ఏ సి మిత్ర సంఘాల కార్యవర్గంతో సమావేశం అనంతరం సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమం కు జిల్లాలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు , పెన్షనర్లు, యూనిట్ కార్యవర్గ సభ్యులు జేపీసీ మిత్ర సంఘాలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

శాకాంబరీ అమ్మవారుగా అమ్మవార్లు దర్శనం

విశాలాంధ్ర.రాజాం: స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో వెలసి ఉన్న శ్రీ నవదుర్గ అమ్మవారు, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవార్లు శాకంబరీ అమ్మవార్లుగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ప్రతీ ఏడాది ఆషాఢ మాసంలో అమ్మవార్లను శాకాంబరీ అమ్మవార్లుగా అలంకరిస్తారు. ఆ ప్రకారం ఈ ఏడాది కూడా అర్చకులు శ్రీనివాసరావు, రామచంద్రరావు లు అమ్మవార్లను కూరగాయలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మూడు రోజులపాటు అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చిన తరువాత కూరగాయలతో ప్రసాదం తయారు చేసి భక్తులకు అందజేస్తారు. మంగళవారం ప్రారంభమైన ఉత్సవాలు గురువారంతో ముగుస్తాయి. గురువారం కూరగాయలు తీసి, వేరు చేస్తారు. శుభ్రపరిచి వాటితో ప్రసాదం తయారు చేసి, శుక్రవారం జరిగే అన్నదానంలో భక్తులకు అందజేసేందుకు ధర్మకర్త వానపల్లి నర్సింగరావు, ఈవో శ్యామలరావు, కూరాద వెంకటరావు, కమిటీ సభ్యులు తదితరులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు శాకాంబరీ అమ్మవారిని దర్శించుకుంటున్నారు.